శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యత

## హర్షం వ్యక్తం చేసిన విపిఆర్



**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త – వైద్యం** కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపికి తగు ప్రాధాన్యతను ఇవ్వడంతో నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్ని రంగాల అభివృద్ధికి సీఎం నార చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నిర్మల సీతారామన్ ఏపీకి భారీగా నిధులు విడుదల చేసిన కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు రాష్ట్రానికి భారీ స్థాయిలో నిధులు రాబట్టేలా చేశాయని వ్యాఖ్యానించారు. సమర్థవంతమైన నాయకత్వం ఎలా ఉంటుందో సిఎం చంద్రబాబు చేసి చూపారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనల ఫలితంగా రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం దక్కిందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడం పై ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు కేటాయింపు పై ఎంపి సంతోషం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో వెనుకబడిన రాయలసీమ ప్రాంతం, ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడం ద్వారా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అలాగే పారిశ్రామికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేసేలా హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం ప్రకటించడం శుభపరిణామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు, పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి ద్వారా కంపెనీలు ఏర్పడి వేలాదిమంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని అన్నారు. పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్రాజెక్టు, ఏపీ విభజన చట్టం అమలుకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నామని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం పై ఎంపీ వేమిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఫోటో

## కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని హర్షం వ్యక్తం చేసిన జేపిసి చైర్మన్



నెల్లూరు అర్బన్, జులై 23, ప్రభాతవార్త రూ. 0 ' 3 లక్షలు – నిల్, రూ. 3-7 లక్షలు – 5 శాతం, రూ. 7-10 లక్షలు – 10 శాతం, రూ. 10-12 లక్షలు – 15 శాతం, రూ. 12 – 15 లక్షలు – 20 శాతం, రూ. 15లక్షలకు పైగా – 30 శాతం ప్రకారం కేంద్రం కొత్త పన్ను విధానం తీసుకురావడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మంచి ఊరటను కలిగించిందని ఈ విధానాన్ని తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జేపీసీ చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలుపై అధికారులతో సమావేశం



నెల్లూరు అర్బన్, జులై 23, ప్రభాతవార్త ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక సచివాలయ సిబ్బంది ద్వారా పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రధానమంత్రి విశ్వకర్మ పతకం ఉద్దేశాలను వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల వృత్తి కళాకారులకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు 68546 దరఖాస్తులు వచ్చాయని, వీటిని మూడు దశల్లో పరిశీలన చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, అందుకనుగుణంగా పరిశీలన చేయాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం నిబంధనల మేరకు వృత్తినే నమ్ముకున్న కళాకారులు వారి వారి వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుని వారి కుటుంబాలను పోషించుకునే విధంగా తయారు కావాలన్నారు. గురుశిష్య పరంపరను కొనసాగించే విధంగా వృత్తి నైపుణ్యాలను ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో తర్వాతి తరాలకు అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏపిడి సాంబశివ రెడ్డి, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద, ఎల్‌డిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి మనసుఖ్ మాండవీయతో ఎంపీ వేమిరెడ్డి భేటీ



నెల్లూరు వైద్యం, జులై 23, ప్రభాత వార్త: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు కేంద్ర కార్మిక ఉపాధిశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ గారిని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల నేప థ్యంలో మంగళవారం కేంద్ర మం త్రిని కలిసిన ఎంపీగారు.. ఆయనతో భేటీ అయి కార్మికులకు సంబంధించి వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. నెల్లూరు జిల్లా పరిధిలో అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, వారికి సంబంధించి స్కీమ్స్ వంటి అంశాలను కేంద్రమంత్రితో చర్చించారు. అలాగే జాతీయ ఆహార భద్రతా చట్టం, ఉపాధి హామీ పథకం, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, ప్రధానమంత్రి అవాస్ యోజన, గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్, పీఎం స్వానిధి వంటి పథకాలపై కేంద్రమంత్రితో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు చర్చించారు.

## కామాక్షితాయి సేవలో రాష్ట్ర పురవాస్తు శాఖ ప్రధానకార్యదర్శి



**బుచ్చి జులై 23 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురావస్తు , మ్యూజియం శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. వాణిమోహన్, ఐఎఎస్ , తిరుమల, తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె శ్యామల రావు, ఐఎఎస్ , జె. శైలజారావు వారి కుటుంబసభ్యులు మంగళవారం నాడు మల్లికార్జునస్వామి కామాక్షితా యిని దర్శించుకున్నారు. అమ్మవారికి శ్రీచక్ర నవావరణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల య ఇఒ ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, జిల్లా దేవాదాయశాఖాధికారి జె శ్రీనివాస్, అతిధులను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. శ్రీలక్ష్మీగణపతి స్వామి వారికి, శ్రీమల్లికార్జునస్వామి వారికి, శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తరశతనామార్చన పూజలు చేయించి చేయించారు. ఆలయ అర్చకులకు అతిధులకు శ్రీవార్ల పట్టు వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం తీర్ధ ప్రసాదాలు అందజేశారు. దేవస్థాన సిబ్బంది, టిటిడి సిబ్బంది, పురావస్తు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను సత్కరించి ఆశీస్సులు అందించిన మురళీమోహన్ స్వామి



**కావలి, జులై 23 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్‌ను నెల్లూరులోని కార్యాలయంలో కావలి శ్రీ శైవక్షేత్ర శివశక్తి పీఠం ట్రస్ట్ శ్రీశ్రీశ్రీ మురళీమోహన్ స్వామి దుశ్శాలువతో సత్క రించి ఆశీస్సు లు అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం స్వామి కలిసి శంఖం ఊది మంత్రో చ్చారణ చేశారు. కలెక్టర్‌ను దీవించి మంచి పరిపాలన అందిస్తావని ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్‌గా ప్రజల ప్రశంసలు అందుకుంటారని తెలిపారు.

## తలుపూరుపాడులో పోలేరమ్మతల్లి గ్రామోత్సవం



**సంగం జులై 23 ప్రభాతవార్త** తలుపూరుపాడు గ్రామంలో గ్రా మదేవత శ్రీపోలేరమ్మ తల్లి గ్రామో త్సవం కన్నుల పం డుగగా జరిగిం ది. అమ్మవారి జాతరమహోత్సవం లోభాగంగా అమ్మ వారి గ్రామోత్సవం వేడుకగా నిర్వ హించారు. పోలేరమ్మ తల్లిపులివాహ నంపైన గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు.

# వర్షాకాలపు సమస్యల పట్ల ముందస్తు చర్యలు తీసుకోండి

## ప్రజలకు సమాచారానికై టెలిఫోన్ సహాయక కేంద్రాల ఏర్పాటు



**నెల్లూరు కార్పొరేషన్, జులై 23, ప్రభాతవార్త:** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని, బహారంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అదనపు కమిషనర్ శర్మద తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రధాన రోడ్లను క్రమంతప్పకుండా శుభ్రం చేయాలని, అన్ని డివిజనుల్లో ఇండ్ల చుట్టూ, ప్రాంగణాల్లో నీరు నిల్వ ఉండకుండా చేసుకునే విధంగా గృహాల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి వారి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సూచనలు ఇవ్వాలని వెల్లడించారు, వర్షపు నీరు ప్రవహించేందుకు వీలుగా అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత, మురుగు తొలిగింపు పనులను ప్రతిరోజూ చేపట్టాలని ఆదేశించారు. తడి పొడి చెత్తను విడివిడగా అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే జరిమానాలు విధించాలని సూచించారు. చెత్త తరలింపు వాహనాల నుంచి వ్యర్థాలు రోడ్డుపై పడకుండా సరైన విధానం ద్వారా తరలించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. దోమల ఎదుగదలకు దోహదపడే మంచినీటి సరఫరాలో లీకేజీ ప్రాంతాలు, వాడి పడేసిన టైర్లలో నిల్వ ఉండే నీరు, బహిరంగ ప్రదేశాల్లో డంప్ చేసిన ఖాళీ కొబ్బరి బోండాలలో నిల్వ ఉండే వర్షపు నీరు, పూల కుండీలు, వాడకంలో లేని నీటి తొట్లు, బావులపై ప్రజలందరికీ చైతన్యం కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పులు ఫలితంగా సీజనల్ వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధులపట్ల సమాచారం, చికిత్స, ఇతర వివరాల కోసం 0861-2316777 నెంబరులో సహాయ సిబ్బందిని అందుబాటులో ఉంచామని, మంచినీటి సరఫరా, పారిశుధ్యం అంశాలపై సమస్యల కోసం 0861-23 56 777 నెంబర్ ద్వారా సహాయాన్ని అందించేందుకు ఉదయం 6:00 నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు ప్రత్యేక సిబ్బందిని నియమించామని అదనపు కమిషనర్ తెలిపారు. సంబంధిత సమాచారం కోసం సంప్రదించాలని సూచించారు. ఈ సమీక్షలో నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం సూపర్‌వైజర్లు, ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ముసునూరు బాలాజీనగర్‌లో రమణయ్య ఇంట్లో చోరీ

**కావలి, జులై 23 ప్రభాతవార్త :** కావలి సమీపం ముసునూరు బాలాజీనగర్‌లోని పాకల రమణయ్య నివాసంలో చోరీ జరిగింది. ఇంట్లోని మూడు సవర్ల బంగారు నగలు, ఒకటిన్నర కేజి వెండి వస్తువులను గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. బాధితులు కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కావలి రూరల్ సిఐ కె. శ్రీనివాసరావు గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. పాకల రమణయ్య కావలిలోని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. ఆయన భార్య పాకల ప్రమీల ఆర్టీసిలో కండక్టర్‌గా పనిచేస్తున్నారు. ప్రమీల బెంగుళూరులో వుంటున్న కుమార్తె వద్దకు నాలుగు రోజుల కిందట వెళ్లారు. పాకల రమణయ్య జమ్ముల పాళెంలో కనకదుర్గమ్మ పొంగళ్ళకు సోమవారం వెళ్లారు. మంగళవారం ఉదయం 6 గంటలకు ప్రమీల ఇంటికి రాగా, రమణయ్య ఉదయం 7 గంటలకు వచ్చారు. తలుపు తాళం తీసి లోపలకు వెళ్లారు. బెడ్‌రూమ్ కిటికీ పక్కన వున్న గ్రిల్స్ ఊడదీసి లోపలకు ప్రవేశించి ఇంట్లో వున్న బీరువాలోని నెక్లెస్, కమ్మల జత, తాళి బొట్టు గుండ్లు సుమారు 3 సవర్ల బంగారం, ఒకటిన్నర కేజి వెండి వస్తువులు దొంగలు దొంగిలించారని బాధితులు ఫిర్యాదు చేశారని సిఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలోయువకుడు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు



కలువాయి జులై 23 ప్రభాతవార్త మండలంలోని వెంకటరెడ్డిపల్లి పెన్నాబ్రిడ్జి పైన రోడ్డు ప్రమాదంలో కలువాయి గ్రామానికి చెందిన కట్టెబోయిన లక్ష్మీ సూర్య(17) ఈ సంఘటనలో మృతి చెందాడు. అదే విధంగా మరో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసుల కథనం మేరకు కలువాయి నుండి సోమవారం రాత్రి మెటార్‌బైకుపైన వెళుతున్న క్రమంలో బ్రిడ్జిపైన మృతి చెంది వున్న గెదె కనబడకి దానిని ఢీకొట్టి మోటార్‌బైకు బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న యువకులలో సూర్యపరిస్థితి తీవ్రం కావడంతో 108 ద్వారా నెల్లూరుకి తీసుకెళుతుండగా మార్గమద్యలో మృతి చెందాడు. సూర్యా ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం నెల్లూరులో చదువుతుండగా హోమ్‌సిక్ శెలవలకి కలువాయి వచ్చాడు. ఈక్రమంలో ఈ దుర్ఘటన జరిగింది. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు కసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్లు, భవనాల శాఖా మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డిని కలిసిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 23 ప్రభాతవార్త** రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డిని మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. కావలి నియోజకవర్గంలోని మత్స్యకార నేతలతో రోడ్లు, భవనాల శాఖా మంత్రిని కావ్య కలిశారు. కావలి నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిని మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రి జనార్ధన్‌రెడ్డి స్పందించి కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే కావ్యకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార సాధికార కమిటీ సభ్యులు సోమయ్యగారి రమణ, కుర్రు కొండయ్య, ప్రార్ధనరావు, శ్రీనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన రావూస్ విద్యార్థులు



**నెల్లూరు, జులై23 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్ధులకు అబినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై. కోటేశ్వరరావు మాట్లాడుతు తమ విద్యార్థులు తమ బిఎస్సీ ఎమ్మెసీఎస్‌లో ఎస్‌కే జాకీరా 99.5శాతం బిఎస్సీ ఎల్ఎస్‌లో ఎస్ హాబీబా తబసుం 96శాతం, బిసిఏ విభాగంలో ఏ. రోలీకుమారి 95.5 శాతం , బిబిఏ విభాగంలో ధన్యశ్రీ దీప్తి 95శాతం సాదించటం జరిగిందన్నారు. అలాగే బికాం సిఏలో ఎస్‌డి వసియా ముస్కిత్ 93శాతం సాధించి సత్తా చాటారని పేర్కొన్నారు. అన్నీ , విభాగాల్లో అన్నీ పరీక్షల్లో తమ విద్యార్ధులు ఎల్లప్పుడు ముందు ఉంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం డిగ్రీలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారు త్వరలో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై. శివసంకేత్, సిఈఓ ఎన్. శివారెడ్డి, డీన్ సుందర్, ప్రిన్సిపాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపికి వరాల జల్లుపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హర్షం



**కోవూరు, జులై23ప్రభాతవార్త** కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు వరాల జల్లు కురిపించడంపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిహర్షం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌పై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఏపి సియం నారా చంద్రబాబునాయుడు కృషి వల్లే కేంద్ర బడ్జెట్‌లో ఏపికి పెద్ద పిఠ వేశారన్నారు. మంగళవారం లోకసభలో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ 2024.25కు సంబందించి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సాయం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రినిర్మలా సీతారామన్ తెలియజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. విభజన చట్టంలోపేర్కొన్న అన్ని అంశాలను అమలు చేస్తామని ప్రకటిండంతో పాటు, రాష్టానికి ప్రత్యేక అర్ధిక సహకారం అందిస్తామనికేంద్ర మంత్రి తెలియచేయడం ఎన్‌డిఎ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ బడ్జెట్‌లో ఏపిరాజధాని అమరావతికి రూ.15 వేల కోట్ల రూపాయిల నిధులు కేటాయించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటించడం స్ఫూర్తిదాయకమన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వంముందుకు రావడమే కాకుండా కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక స్థానాన్ని కల్పించడం ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రజా పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు, విశాఖ..చెన్నై ఇండస్ట్రీయల కారిడార్ అభివృద్ధికి నిధులు కేటాయించడం, హైదరాబాద్..బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడాప్రత్యేక నిధులు ఇవ్వడంతో పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్ళు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికినిధులు కేటాయిస్తానని కేంద్ర ఆర్థిక మంత్రి స్పష్టం చేయడం ఏపికి శుభపరిణామమన్నారు. విభజన చట్టంలో పొందు పరిచినట్లు వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తామనడం ,రాయలసీ మ, ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్రకు నిధులు కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి ప్రకటించడం ఏపి విభజన చట్టం అమలుకుపూర్తి స్థాయిలో కట్టుబడి వున్నామని, ఏపీ సర్వతో ముఖాభివృద్ధి కోసం ఎన్‌డిఎ సర్కార్ చిత్తశుద్ధితో పని చేస్తుందనేవిషయాన్ని చెప్పకనే చెప్పిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్టానికి నిధులు కేటాయించిన ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర బడ్జెట్‌లో రాష్టానికి పెద్ద ఎత్తున కేటాయింపులు వచ్చేలా కృషి చేసిన రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బిట్రగుంట వద్ద పట్టాలు తప్పిన గూడ్సు





బిట్రగుంట, జులై 23 ప్రభాతవార్త దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు దక్షిణ సమీపాన మంగళవారం వేకువజామున 4.30 గంటల ప్రాంతంలో గూడ్సు వ్యాగిన్లు పట్టాలు తప్పాయి. నెల్లూరు నుండి బిట్రగుంట వైపు వస్తున్న గూడ్సు మెయిన్ లైన్ నుండి యార్డులోకి ప్రవేశిస్తున్న సమయంలో క్రాస్ ఓవర్ వద్ద పట్టాలు తప్పింది. ఎరువులతో వస్తున్న ఈ గూడ్సు అధిక లోడుతో వున్న కారణంగా క్రాస్ ఓవర్‌లో పట్టాలు తప్పడంతో రెండు బోగీలు పూర్తిగా, ఒక బోగీ పాక్షికంగా పట్టాలు తప్పాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక రైల్వే అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. పట్టాలు తప్పడంతో ఎల్‌సి గేటు వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రైళ్ళ రాకపోకలకు స్వల్పంగా అంతరాయం కలిగింది. పట్టాలు తప్పిన గూడ్సులో నుండి ఎరువులను దించి ఆధునిక యంత్రాలతో దెబ్బతిన్న పట్టాలను మరమ్మతులు చేయడంతో పాటు వ్యాగిన్లను యుద్ధప్రాతిపదికపై రైల్వే కార్మికులు పట్టాలు ఎక్కించారు. సమాచారం అందుకున్న డివిజనల్ ఎడిఆర్‌యం యట్విన్, సీనియర్ డిసియం ఆలీఖాన్, నెల్లూరు రైల్వే ఎడిఎన్ రాజేంద్రప్రసాద్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు. గూడ్సు వ్యాగిన్లు మెయిన్ లైన్ నుండి లూప్ లైన్‌లోకి వచ్చేటప్పుడు క్రాస్ ఓవర్ వద్ద ప్రమాదం జరగడం వల్ల నష్టమేమి పెద్దగా సంభవించలేదని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

## ఆంధ్రరాష్ట్రానికి కేంద్రం వరాల జల్లు అద్భుతం



**బుచ్చి జులై 23 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలలోనే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించడం అద్భుతమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ గల నాయకుడు అనేందుకు ఇది నిదర్శనమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వింజం రామానాయుడు ప్రశంసించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ( అమరావతి రాజధాని అభివృద్ధికి) 15 వేల కోట్లు కేటాయించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరంకి పూర్తి స్థాయిలో నిదులు అందిస్తామని చెప్పడం అపూర్వం అని కొనియాడారు. రాయలసీమ, ప్రకాశం,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి, పారిశ్రామికా భివృద్ధికి హైదరాబాద్,బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లోని నోడలకు ప్రత్యేక సాయం ప్రకటించడం హర్షనీయమని అన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలు అభివృద్ధి, నీరు,విద్యుత్,రైల్వే,రోడ్లు ప్రాజక్టులకు ప్రత్యే నిధులు కేటాయింపు, విభజన చట్టంలో హామిలు అమలు, పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్రాజక్టు ప్రకటించడం ఇది కూటమి విజయానికి గొప్ప బహుమతి అని అన్నారు.రానున్న రోజులలో ఆంధ్రప్రదేశ్ అభివృద్దిలో అగ్రగామి కావడం తధ్యమని ఆయన దీమా వ్యక్తం చేశారు. అలాగే మన జిల్లా,మన కోవూరు నియోజకర్గం కూడా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో అనూహ్యారీతిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా4వ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వాలు




**కావలి, జులై 23 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 4వ విడత క్రియాశీలక సభ్యత్వాల నమోదు అట్టహాసంగా జరుగుతోందని జనసేన పార్టీ నేతలు తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ కావలి పట్టణ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్‌లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు జిల్లా జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అజయ్‌బాబు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ సభ్యత్వాలు నమోదు చేస్తున్నామని తెలిపారు.ఈ సభ్యత్వాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు వల్ల వచ్చే బీమా సౌకర్యాలు కూడా పొందవచ్చు నన్నారు. జనసేన సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా వస్తుందన్నారు. సభ్యత్వం తీసుకున్న వారిలో ఎవరైనా ప్రమాదంలో చనిపోయినా 5 లక్షలు ప్రమాద బీమా వస్తుందన్నారు. పూర్తి స్థాయిలో అంగవైకల్యం చెందిన వారికి 5 లక్షలు బీమా, పాక్షికంగా అంగవైకల్యం చెందిన వారికి రెండున్నర లక్ష ప్రమాద బీమా, గాయాలైన వారికి 50 వేలు ప్రమాద బీమా వస్తుందన్నారు. అందుచేత నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు, ప్రజలు సభ్యత్వాన్ని నమోదు చేసుకుని సద్విని యోగం చేసుకోవాలన్నారు. అలాగే జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం వున్న వారికి పార్టీ పదవులలో కానీ లోకల్ బాడీ ఎన్నికలలో గానీ ప్రత్యేక గుర్తింపు వుంటుందన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ముఖ్యనాయకులు గుంటుపల్లి కృష్ణయ్య, పాలడుగు వెంకటేశ్వర్లు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్లపై పంచాయతీ చర్యలు



**వింజమూరు, జులై23,ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 340/2ఎలో 5-67 ఎకరాల్లో పంచాయతీ అనుమతులు లేకుండా వేసిన లే అవుట్‌పై మంగళవారం పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. పంచాయతీ ఇఒ శ్రీనివాసులురెడ్డి , సచివాలయ కార ్యదర్శి రమాదేవిలు సిబ్బందితో కలసి వెళ్ళి లే అవుట్ రాళ్ళను తొలగించి బోర్డును ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ అనుమతి లేని అనధికారి లే అవుట్‌లను కొనుగోలు చేస్తే అనుమతులు లభించని ఇఒ తెలిపారు.

## గీతామయి ఓల్డేజ్ హోమ్‌లో అన్నదానం



**కావలి, జులై 23 ప్రభాతవార్త :** కావలి పట్టణ శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గీతామయి ఓల్డేజ్ హోమ్‌లో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రవాసభారతీయులు ఫణీంద్ర సతీమణి అఖిలేశ్వరి పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతామయి ఓల్డేజ్ హోమ్ చైర్మన్ పాండు, శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవులు మాట్లాడుతూ ఆభాగ్యులకు ఒక పూట భోజనం ఏర్పాటు చేసిన అఖిలేశ్వరికి అభినందనలు తెలిపారు. ఈ ఆశ్రమంలోని వృద్ధులు ఉజ్వల భవిష్యత్తుతో వుండాలని భగవంతుడిని కోరారు.

## మా పొలాలు అమ్మకాల్లో ఎవరి ప్రమేయం లేదు




**మనుబోలు, జులై 23, ప్రభాతవార్త :** మండలంలోని బండేపల్లి రెవెన్యూ, జట్లకొండూరు రెవెన్యూ పరిధిలో అసైన్డ్‌మెంట్ భూముల విషయంలో ఎవరి ప్రమేయం లేదని ఆ గ్రామ దళిత రైతులు బీజేపీ సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మండల కేంద్రమైన మనుబోలులో అసైన్డ్‌మెంట్ భూములు గోల్‌మాల్ విషయమై వచ్చిన ఆరోపణలను ఆయన రైతులతో కలిసి ఖండించారు. 1975లో సర్వే నెంబరు 426లో 16 మంది ఎస్సీ రైతులకు ప్రభుత్వం పట్టా ఇచ్చిందని, ప్రస్తుతం వాటి అమ్మకాలు, కొనుగోలు విషయంలో వచ్చిన ఆరోపణలలో వాస్తవం లేదని, తమ దళిత రైతులు ఎవరికి అన్యాయం జరగలేదని చెప్పారు. ఎస్సీలు అమ్ముకుంటే బాగుపడితే చూడలేని వాళ్ళు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, ఎస్సీల ఎదుగుదలను ఎవరు ఆపలేరని, తమను అణగదొక్కాలని చూస్తే సహించేది లేదని సుధాకర్ తెలిపారు. ఎస్సీ రైతుల భూముల ఆక్రమణ గురించి మాట్లాడిన వ్యక్తే 2004లో పది ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్ముకున్నాడని ఆరోపించారు. కాలని వద్ద దారిని లేకుండా చేసి ప్రభుత్వ భూమి ఆక్రమించి అమ్ముకున్నాడని చెప్పారు. మా భూముల విషయంలో ఏదైనా అవకతవకలు జరిగితే అధికారులు చూసుకుంటారని పేర్కొన్నారు. అలా జరిగితే చట్టపరమైన చర్యలకు మేము అధికారులను ఆశ్రయిస్తామని సుధాకర్ తెలిపారు. ఆయన వెంట డిక్కి శ్రీనివాసులు, దనబాక బుజ్జమ్మ, బూదాటి మస్తానమ్మ, బూదాటి రవిలు పాల్గొన్నారు.

## 100% లక్ష్యాలను పూర్తి చేయాలి



**ఉదయగిరి, జులై 23,ప్రభాతవార్త:** గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెలవారి సెక్టార్ సమావేశాన్ని నందు వైద్యాధికారులు ఎం.శివ కల్యాన్,ఎన్.వినీత ఆరోగ్య సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాధానలలో వెను కబాటు వహిస్తే సహించేది ప్రసక్తి లేదని తెలియ జేశారు. ఆర్.సి.హెచ్.పోర్టల్ నందు గర్భవతులు,చిన్నారుల నమోదు 100% పూర్తి చేయాలని అప్రేషన్ ఎప్పటికప్పుడు పోటీ పూర్తి చేయాలని సూచించారు.ప్రస్తుతం ఆశా కార్యకర్తలు చేస్తున్న ఇంటింటి ఎన్.సి.డి సర్వే కార్యక్రమాన్ని ఏ.ఎన్.ఎం లు ఎం.ఎల్.హెచ్.పి లు ప్రతిరోజు తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని తెలియజేశారు.క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా అడల్ట్ బి.సి.జి టీకాను అర్హులైన వారికి అందజేయాలని తెలియజేశారు. స్టాఫ్ దయేరియా కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్త,ఏ.ఎన్.ఎం,పంచాయితీ సెక్రటరీ గ్రామాలలో పారిశుధ్యం మరియు డయేరియా కేసులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియ జేశారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభలకు వెళ్లి వ్యాధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ శివకుమారి, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి .వెంకటసుబ్బయ్య, పర్యవేక్షకులు చెన్నయ్య మీ అంకమ్మ, ఏ ఎన్ ఎం లు, ఎమ్.ఎల్.హెచ్.పి లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఆస్పత్రిలో డాక్టర్లను నియమించండి



**ఉదయగిరి, జులై 23,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అంతంత మాత్రమే దొరుకుతుందన్న అపవాదుల మధ్య ఇక్కడున్న కొంతమంది డాక్టర్లను బదిలీలు చేస్తుండడంతో పేదలకు వైద్యం పూర్తిగా అందుబాటులో ఉండకుండాపోవడం జరుగుతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.అరకొర సిబ్బందితో విధులు నిర్వహిస్తూ రోగుల పట్ల పూర్తిస్థాయి వైద్యాన్ని అందించలేని స్థితిలో ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం ఉందని గిరిజన నాయ కులు ప్రజా పాలకులు ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకోకపోవడంతో అద్వాన స్థితిలో ఉందని ఈ ఆసుపత్రిలో విధులు నిర్వహించడానికి డాక్టర్లు రావడం చాలా కష్టమని కానీ ఈ మధ్యకాలంలో ఇక్కడ విధులను చూస్తున్న డాక్టర్లను వేరే ప్రాంతాలకు బదిలీలు చేస్తున్నారని మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ప్రజలకు వైద్యం చాలా ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రభాతవార్తతో పలువురు మాట్లాడుతూ ఉన్నత అధికారులు ఇక్కడ పరిస్థితులను అర్దం చేసుకొని డాక్టర్ సంశుద్దిన్ ప్రజల పట్ల ప్రేమగా ఉంటారని ఆయన హస్తవాసి మంచిదని ఇక్కడ ప్రజలు నమ్ముతున్నారని అలాంటి డాక్టర్ని వేరే చోటికి బదిలీ చేస్తున్నారని తెలిసి తాము తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని అన్నారు.

## ఇల్లుకాలిపోయిన బాధితుల్ని ఆదుకోండి



**బుచ్చి జులై 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణం లో ఇల్లు కాలిపోయి నెలలు గడుస్తున్నా ఇప్ప టి వరకు ప్రభుత్వం నుం డి ఎలాంటి సహాయం అందలేదని బాధితురాలు కోనేటి విజయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె జనసేన నాయకులతో కలిసి తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించిన తనకు సహాయం చేయాలని ఆమె అభ్యర్ధించారు. అలాగే తనకు ఇళ్ళ స్ధలం కేటాయించాలని కోరింది. ఈకార్యక్రమంలో జనసేన నాయకులున్నారు.

## పారిశుధ్య పనులను వేగవంతం చేయండి



**ఉలవపాడు, జులై 23, ప్రభాతవార్త :** వర్షాలు కురుస్తుండటంతో గ్రా మాల్లో పారిశుధ్య పను లను వేగవంతం చేయా లని ఎంపీడీఓ ఎన్. విజ య అన్నారు. మంగళ వారం ఉలవపాడు మం డలం బద్దిపూడి గ్రామ సచివాలయంలో ఉప సర్పంచ్ మానం బాలకోటయ్య అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి నాయబ్ రసూల్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి తాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తాగునీటి కోసం జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రవేశపెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో తాగునీటి సమస్యను తీర్చేందుకు కార్యచరణ చేడుతున్నామన్నారు. అలాగే భీమవరం గ్రామంలో సర్పంచ్ మేడిద రాజమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. మరియు కృష్ణాపురం సర్పంచ్ మందాడి సుశీలమ్మ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు అన్ని శాఖల సచివాలయ సిబ్బంది పర్యవేక్షిస్తూ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. జల జీవన్ మిషన్‌కు సంబంధించి సర్వేలపై ఆరా తీశారు. ప్రతి అధికారి నిబద్దతతో పని చేసి అన్ని వేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తజియారాణి, లక్ష్మీలత, ప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో గ్రామసభ



**వరికుంటపాడు, జులై23, ప్రభాత వార్త :** మండలంలోని రామాపురం గ్రామ పంచాయతీకి సంబందించి మంగళవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ ఆరికొండ పెంచలమ్మ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈకార క్రమంలో ఎంపిడిఒ వెంకటకృ ష్ణకు మారి పాల్గొని మాట్లాడుతు గ్రామంలోశానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఓడిఎఫ్ జలజీవన్ మిషన్ అంశాలపై వివరించారు.ప్రతి వక్కరు మరుగుదొడ్ల వాడకాన్ని అలవరచుకోవాలని తడి,పొడి చెత్తలను వేరువేరు డస్ట్‌బిన్‌లో వేయాలని సూసించారు.జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగ ప్రతి ఇంటికిమంచినీటి కుళాయిని ఏర్పాటుచేయడం జరుగుతు ందన్నారు.వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారిని రెండురోజులలో గుర్తించాలని సచివాలయ సిబ్బందికి సూసించారు.అలాగే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశానుసారం వికలాంగులకు ట్రైసైకిళ్ళను అందించడం జరుగుతుందని అందుకోసంఅర్హులైన వారిని గుర్తించాలని వెల్ఫేర్ అసిస్టెంటుకు సూసించారు,స్టాప్ డయోరియ కార్యక్రమంలో భాగంగ గ్రామంలో ఎక్కడా మురుగునీరుని ల్వలేకుండ చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈకార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వెంకటకృష్ణయ్య,టిడిపి యువనేత ఆరికొండ వెంకటరత్నంసచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్‌లలో ప్రభుత్వ స్థలాలను కాపాడండి




**రాపూరు,జులై23ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీ పంలోని మద్దెలమడుగులో ఎంతో విలువైన రోడ్డు రహదారి, వాగుపొరం బోకు, ప్రభుత్వ భూములలో నిబంద నలకు విరుద్దంగా అక్రమ లేఅవుట్‌లు ఏర్పాటు చేసి కోంత మందిసోమ్ము చేసుకుంటున్నారని విలువైన ఈ భూములను కాపాడాలని రాపూరు తహశిల్ధార్ వెంకటస్వామికి మంగళ వారం ఏపి ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక ఆధ్యక్షుడు గద్దల మునెయ్య వినతి పత్రం సమర్పించారు. దీనిపైవిచారణ నిర్వహించి న్యాయం చేస్తానని తహశిల్దార్ తెలిపారు. ఈ సందర్బంగా మునెయ్య మాట్లాడుతూ మద్దెలమడుగుసెంటర్‌లో సర్వే నెం.220.ఎ,220.బి, 225,226,1056, 472 లో కోట్లాది రూపాయిలు విలువ చేసే ప్రభుత్వభూములు వున్నాయని, వీటినఇ కొందరు రియల్ ఏస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్రభుత్వ ఖజానాకు గండి కోడుతూఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ లేఔట్‌లు ఏర్పాటు చేసి పక్కా సర్వే నెంబర్లతో స్ధానిక సబ్ రిజిస్టార్ కార్యలయంలో ముడుపులు చెల్లించి రిజిస్ట్రేషన్‌లు చేస్తూ కోట్లాది రూపాయిలు సంపాదిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ భూములపైసంబంధింత శాఖల అధికారులు సర్వే నిర్వహించి వాటిని స్వాధీనపరచుకోవాలని,ఎలాంటి అనుమతులు లేకుండాఏర్పాటు చేసిన లేఔట్‌లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని ప్రజా సంఘలతోకలసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈయన వెంట మాల మహానాడు నాయకులు నన్నంమునేయ్య, గిరిజన నాయకులు ప్రసాద్ తదితరులున్నారు.

## రాష్ట్రంలో మహిళలకు మాన ప్రాణ రక్షణ లేకుండా పోతోంది




**కావలి, జులై 23 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళలకు,సమాజంలో మాన ప్రాణ రక్షణ లేకుండా పోయిందని పుట్టిన పసికందు నుంచి కాటికి చాపే ముసలి వారి దాకా అత్యాచారాలు, అఘాత్యాలు జరుగుతూనే వున్నాయని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకల శారద, జమాయితే ఇస్లామీ ఇహింద్ కార్యదర్శి ఫాతిమాలు విమర్శించారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జులై నెలలోనే మహిళలపై, ఐదు మంది మైనర్ బాలికలపై అత్యాచారాలు జరిగాయని, కొందరిని చంపేశారని తెలిపారు. విజయనగరం జిల్లాలో ఈ నెల 9వ తేదిన 5 నెలల పసికందుపై అత్యాచారం చేశారంటే ఈ సమాజం ఏమైపోతుందని ప్రభుత్వాలు ఆలోచించాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్మార్ట్ ఫోన్‌లో అశ్లీలతా వీడియోలు చూడటం, మద్యం, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు సేవించి మగాళ్లు మృగాలుగా మారుతున్నారని తెలిపారు. ఈ నెలలోనే ఏలూరులో 16 ఏళ్ల బాలికను అదృశ్యం చేసి అనేక మంది రేప్ చేసి చంపేశారన్నారు. అలాగే నందికొటుకూరులో 9 ఏళ్ల బాలిక పార్కులో ఆడుకుంటుండగా బాలికను ప్రేరేపించి అత్యాచారం చేసి చంపేసి గోతంలో కుక్కి నదిలో పడేశారన్నారు. గుంటూరు జిల్లా పత్తిపాడులో కూడా ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఈ సంఘటనలు తెలుస్తుంటే భయభ్రాంతులు కలుగుతున్నాయన్నారు. ఆడ పిల్లలుగా పుట్టడం నేరమా, ఆడ పిల్లలను కనడం నేరమా అని ఆలోచన వస్తుందన్నారు. మానవ జాతి ఎటు పోతుందన్నారు. పశుపక్షాలు కానీ జంతువులు కానీ ఆడే అనే లింగమే లేకపోతే ఆ జీవరాశులు అభివృద్ది చెందలేవన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న యువతను, మగాళ్లను ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలన్నారు. ప్రస్తుతం హైస్కూలులో విద్యార్థులకు విద్యతో పాటు నైతిక బోధన, మానవ, సమాజ విలువలను తెలిసేటట్లు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. గతంలో అధ్యాపకులు సమాజంలో జరుగుతున్న అఘాత్యాలు, అన్యాయాలపై విద్యార్థులకు తెలియజేసి సమాజ విలువలను కాపాడేవారన్నారు. ఇప్పటి పరిస్థితులలో ఇటువంటివి జరగడం లేదన్నారు. తల్లిదండ్రులు సమాజంలో జరిగే నేరాలు, విధ్వంస చర్యలు, అత్యాచారాలపై తమ పిల్లలకు తెలియజేయాలన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు పిల్లలు వేసుకునే డ్రస్ కోడ్ గురించి విమర్శిస్తున్నారన్నారు. సినిమాలలో హీరోయిన్లు అర్ధనగ్న నృత్యాలు, డ్రస్సులు వేసుకుని ఐటమ్ సాంగ్స్ వేస్తుంటే ప్రభుత్వాలు ఎందుకు లైసెన్సు ఇవ్వాలని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వమైనా, గత ప్రభుత్వమైనా, కేంద్ర ప్రభుత్వమైనా మైనర్లను ఏవి పక్కదోవ పట్టిస్తున్నాయో వాటిని నియంత్రించాలన్నారు. ఈ సమాజంలో మాన ప్రాణ రక్షణ లేదు కనుక మహిళలారా కదలిరండి అంటూ పిలుపునిచ్చారు. ఈ రోజు ఎక్కడో జరిగిందని మౌనం పాటిస్తే రేపు మనింట్లోనే జరగవచ్చునని అందుచేత మనం గళం వినిపించాలన్నారు. మహిళలతో పాటు ప్రజాస్వామ్యవాదులు, స్వచ్ఛంద సేవా సంస్థలు అన్ని ఏకమై మన గళాన్ని వినిపించాలని కావలి ఉమెన్ ఫోర్స్ కోరుతోందన్నారు. అలాగే అత్యాచారానికి గురైన కుటుంబాలను ప్రభుత్వం పరామర్శించి తగిన న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉమెన్ ఫోర్స్, జమాయితే, ఇస్లామి ఇహింద్ సభ్యులు టి.లక్ష్మి, నూర్జహాన్, సుమయ్య, సఖినా, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంతో ఆగిపోయిన ఆధార్ కార్డు అప్డేట్ కార్యక్రమం



**ఉదయగిరి,జులై 23, ప్రభా తవార్త:** ఉదయగిరి మండలంలోని శకునాలపల్లి గ్రామ సచివాల య ంలో గ్రామ సభను నిర్వహించినట్లు పంచాయతీ సెక్రటరీ కరీముల్లా తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగానే మాట్లాడుతూ గ్రామంలోని సమస్య లను గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవటానికి ఆస్కారం ఉందని గ్రామానికి సంబంధించిన అవసరాలను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో చర్చించుకుని ఉన్నాతిధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల మేరకు జులూ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు మండలంలో ఆధార్ కార్డు అప్డేట్ కార్యక్రమాన్ని నిర్వహంచే క్రమంలో భాగంగా మొదటగా శకునాలపల్లెలో నిర్వహించారు అయితే సాంకేతిక కారణాల వల్ల ఆధార్ అప్డేట్ కార్యక్రమం సాయింకాలం వరకు జరగలేదని కేవలం నాలుగైదు ఆధార్ కార్డు అప్డేట్ మాత్రమే చేయగలిగామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు గుర్తింపు కార్డు పొందాలి

**విడవలూరు,జులై 23,ప్రభాతవార్త:** మండలం దంపూరు గ్రామంలో కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కౌలు రైతు తప్పనిసరిగా గుర్తింపు కార్డు పొందాలని తెలియజేశారు దానివలన ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఒక్క పథకం పొందే అవకాశాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు,చేవూరు రాంప్రసాద్,కె శ్రీధర్ నాయుడు,కార్యదర్శి కిరణ్మయి,ఎంపీటీసీ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారికి చద్ది సమర్పణ

**ఉలవపాడు, జులై 23, ప్రభాతవార్త :** ఉలవపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారికి భక్తిశ్రద్దలతో ఆషాఢ మాసంలో చద్ది సమర్పించిన మహిళా భక్తులు పలు వీధుల నుండి తప్పెటతాళాల మధ్య కోలాటం ఆడుతూ ఊరేగింపుగా అమ్మవారికి చద్ది సమర్పించి అమ్మవారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

## రెండు లెప్రసీ కేసులు గుర్తించిన జిల్లా లెప్రసీ అధికారి



**రాపూరు,జులై23ప్రభాతవార్త :** రాపూరు మండలంలో రెండు లెప్రసీ కేసులను జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ సురేంద్ర బాబు గుర్తిం చారు.మంగళవారం ఆయన రాపూరులోని తూర్పు ఆగర్తకట్ట ప్రాంతాన్ని పరిశీలించి ఒక అను మానిత కేసును పరిశీలించిలెప్రసీ కేసుగా నిర్ధారణ చేశారు. అనంతరం వెలుగోను గ్రామంలో మరోక లెప్రసీ కేసును గుర్తించారు. తదుపరివేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన రికార్డులు పరిశీలించి, లెప్రసీ కేసులకు సంబందించివాటిని ఎలా గుర్తించాలి విషయాలను సిబ్బందికి వివరించారు. ఈయన వెంట పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్‌ప్రమీలా రాజకుమారి, డిపియంఒ మోహన్ రావు, ఫిజియోధెరఫిస్ట్ నరసింహులు,సూపర్‌వైజర్లు లింగమూర్తి,ఆరోగ్య,యంఎల్ హెచ్‌పిలు వున్నారు.

## ఆక్రమణల చెరలో డ్రైనేజీ కాలువలు



**ఉలవపాడు, జులై 23, ప్రభాతవార్త :** ఉలవపాడు ప్రధాన కూలి ప్రాంతాల్లో మేజర్ మురుగు కాలువలు ఆక్రమణకు గురయ్యాయి. మురుగు కాలువలపై పలు చోట్లస్లాబులు వేశారు. మరికొన్ని చోట్ల నాప బండరాళ్ళతో పరిచి యధేచ్చగా వ్యాపారాలు సాగిస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి, పంచాయతీ అధికాఉలు చూసి చూడనట్లు నిర్లక్ష్య వైఖరితో చోద్యం చూస్తున్నారు. వ్యాపార కూడలి ప్రాంతాలో షాపుల నిర్వాహకులు షాపుల ముందు మెరక చేసుకుని, ఆర్‌అండ్‌బి రోడ్లపై వర్షపు నీరు మురుగు కాలువలోకి పోకుండా అడ్డుకుంటున్నారు. మురుగు కాలువల ముందు షాపుల్లోని షో కేసులు, బల్లలు వేసి వస్తువులను కొనుగోలుదారులకు కనిపించే విధంగా పెడుతున్నారు. విచ్చలవిడిగా మురుగు కాలువలు దాటి ముందుకు వచ్చి రోడ్డును సైతం ఆక్రమించి ట్రాఫిక్‌కు ప్రతి బంధకంగా తయారవుతున్నారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా రోడ్లపై వర్షపు నీరు నిలబడి తారు రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై పోవాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. షాపుల ముందు డ్రైనేజీ కాలువపై స్లాబులు వేసి వేశారు. దీని వల్ల స్థానికులు డ్రైన్‌లో విచక్షణ రహితంగా వేస్తున్న వ్యర్ధాలు, ప్లాస్టిక్ సంచులు, చెత్త తొలగించడానికి పారిశుధ్య కార్మికులకు పెద్ద సమస్యగా మారింది. మురుగు కాలువలు దాటి ముందుకు వచ్చిన ఆక్రమణదారు లను కట్టడి చేయాల్సిన అధికారులు కూడా పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ అధికారులు చిత్తశుద్దితో బాధ్యతలు చేపట్టి మురుగు కాలువలపై ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## షాది మాంజిల్‌ను సందర్శించిన సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**పొదలకూరు, జులై 23, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని షాదీ మాంజిల్‌ను సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం సందర్శించారు. అనంతరం మైనార్టీ సోదరులకు షాదీ మందిర్ అభివృద్ధికి కృషి చేస్తానని షాదీ మందిర్‌కు కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మైనారిటీల సమస్యలకు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ మైనారిటీలకు ఎప్పుడు అండదండలుగా ఉంటుందని తెలిపారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపు కోసం కష్టపడిన మైనారిటీ నాయకులను, కార్యకర్తలను అభినందించారు. అనంతరం తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ జమీర్ బాషా మాట్లాడుతూ గత వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వంలో మైనారిటీలకు నిలిచిపోయిన సబ్సిడీ లోన్లు, మసీదు మరమ్మతులకు నిధులు, రంజాన్ తోఫా, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఉచిత కుట్టు మిషన్లు ప్రతి కార్యక్రమాన్ని అమలు చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మైనారిటీల సమస్యలను సర్వేపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాధర్ భాషా, షేక్ షబ్బీర్, షేక్ ఖాధర్ బాషా, మంజూరు దేవరం రఘురామ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవేంద్ర, పెంచలయ్య, మనుబోలు గ్రామస్తులు సాని వెంకటరామయ్య, ప్రసాద్, షేక్ దావూద్, షేక్ జబీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరుసమస్యలు తీర్చండి -ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం/కందుకూరు జులై 23, ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కందు కూరు సమస్యలు పరిష్కారించాలని కోరుతూ వినతి పత్రం అందచే శారు. ఇందునిమిత్తం ఆయన మంగళవారం ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా సీఎం ఇంటూరిని సాదరం గా ఆత్మీయ తతోనూ ఆప్యా యతగానూ పలకరించారు.దీంతో ఎమ్మెల్యే కందుకూ రును ప్రకాశం జిల్లాలో కలపాలని, సాగునీరు, తాగునీరు,రాళ్లపాడు, వెలుగొండ ప్రాజక్టు ల ఆవశ్యకతను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి ఆవశ్యకత గురించి ముఖ్యమంత్రికి ప్రణాళికాబద్దంగా వివరించారు. విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రద్ధగా గమని ంచడం, పూర్తిగా అవగాహనచేసు కోవడంతో ఎమ్మెల్యే ఆనందభరితుడయ్యారు. కందుకూరు త్వరలో అభివృద్ధివైపు పయనిస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## మోటారుసైకిల్ డీ : మాల్యాద్రి మృతి

**వలేటివారిపాలెం జులై 23, ప్రభాతవార్త :** మండలంలోని చుండి పాఠశాల సమీపంలో పోలినేనిచెరువు గ్రామానికి చెందని కర్నాటి మాల్యాద్రి (39) మోటారు సైకల్ డీకొనడంతో తలకు బలమైన గాయం తగిలి మృతిచెందాడు.సోమవారం రాత్రి 10గం॥ సమయంలో మృతుడు సైకిల్‌పైమీద, చుండి గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనేయువకుడు మోటారు సైకిల్‌పై మీద ఎదురుఎదురుగా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుకొంది.వలేటివారిపాలెం ఎస్పై బీబీనాయక్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## సకాలంలో జీతాలు,పెన్షన్‌లు చెల్లించండి




**కందుకూరు జులై 23, ప్రభాతవార్త :** ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో జీతభత్యాలు పెన్షన్‌లు చెలి ంచాలని నెల్లూరు జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరక్టర్ డి.గంగాద్రి ట్రజరీ అధికారులుకు సూచించారు. మంగళవారం ఆయన కందుకూరు ఉపఖజానా కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాల యపనితీరును పరిశీలించారు. విధివిదానాలకు సంబందించిన పూర్తి వివరాలను సహాయ ఖజానా అధికారి శ్రీరామ్ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో చిత్తశుద్ధి అంకితబావంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీవో విజయకుమార్‌తోపాటు పలువురు ఉద్యోగులు ఉన్నారు.

## రేపు కరంటుసరఫరాలో అంతరాయం

**కందుకూరు జులై 23, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలో రేపు అనగా బుధవారం కోవూరు విద్యుత్‌లైన్‌వర్క్ ఉన్నందున కోవూరు రోడ్డులో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఇందుకు సహకరించాలని టౌన్ విద్యుత్ ఏఈ నరసింహం తెలిపారు.ఉదయం 9.30నుంచి మద్యాహ్నం 1గంటవరకు బలిజపాలెం, పడమర యాదవపాలెం,రజకపాలెం, కోర్టుకాంప్లెక్స్, 60అడుగుల రోడ్, బలరామయ్యతోట నాంచారమ్మకాలనీ, సాయనగర్, బొగ్గులసంఘం, విజయనగర్ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు కేంద్ర బడ్జెట్ బాటలు వేసింది బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్



**కావలి, జులై 23 ప్రభాతవార్త :** ఆర్థికంగా చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో వరాల వర్షం కురిపించి ఆదుకుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామికరంగం, ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి బడ్జెట్‌లో నిధులు విడుదల చేయడం హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ ఏజెన్సీల ద్వారా 15 వేల కోట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని ఆంధ్రప్రదేశ్ రైతులు దేశ ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన సహాయం చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ బిజెపి ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం దేశంలో కొత్తగా 3 కోట్ల పక్కా గృహాలను మంజూరు చేయించారన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల నిర్మాణం చేపడతారని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుందని వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకు వెళ్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ తెలిపారు.

## రామమూర్తిపేట మున్సిపల్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇవో గోవిందయ్య



**కావలి రూరల్, జూలై 23 ప్రభాతవార్త :** కావలి పట్టణం రామమూర్తిపేటలోని సాయిబాబా గుడి పక్కన వున్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను కావలి మండల విద్యాశాఖాధికారి బి.గోవిందయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్ను తనిఖీ చేసి అనంతరం మధ్యాహ్న భోజనం, గుడ్లు తదితర పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులందరికి యూనిఫామ్, బుక్స్, షూస్ అందే విధంగా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.కిషోర్కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. విద్యార్థుల హాజరు నూరు శాతం వుండే విధంగా చూడాలని, ప్రతి విద్యార్థి పాఠశాలలోనే భోజనం చేయాలని, మంచి రుచికరమైన భోజనం అందే విధంగా చూడాలని కోరారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వాయపాళెం పాఠశాలలో పునాది అభ్యాసన, నైపుణ్యాల అభివృద్ధిపై అవగాహన



**కావలి రూరల్, జూలై 23 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం సర్వాయపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పునాది అభ్యాసన, సంఖ్యా శాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ భాగస్వాములైన విద్యార్థుల తల్లిదండ్రులకు పునాది అభ్యాసన, సంఖ్యా శాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేతుల్లో రాష్ట్రం సురక్షితం



**నెల్లూరు, జూలై 23, ప్రభాతవార్త – వైద్యం :** రాష్ట్రం చంద్రబాబు చేతుల్లో సురక్షితంగా ఉందని, ఆయన నాయకత్వంలో పురోగతి దిశగా అడుగులు వేస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ తెలిపారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సాహిర్ ఖాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లిలో సబ్ డివిజన్ రిజిస్టర్ కార్యాలయం దగ్గం జరిగిన ఘటన సిగ్గు చేటు అని తెలిపారు. సైకో జగన్ రెడ్డి, పాపాల పెద్దిరెడ్డి గత ఐదు సంవత్సరాలు చేసిన పాపాలు కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలు కూడా దగ్గం చేసే దౌర్భాగ్య పరిస్థితికి దిగజారారు. తాంబళపల్లి, మదనపల్లి, పుంగనూరు, పీలేరుకి సంబంధించిన పేద ప్రజల భూముల పట్టాలు, వైకాపా నాయకులు దోచుకున్న అక్రమ అసైన్డ్ భూముల కాగితాలు, వైకాపా అక్రమ మైనింగ్ ఫైళ్లు అన్ని వీళ్ళ బాగోతాలు బయటపడతాయని కాల్చేసే పరిస్థితికి వచ్చారు. జగన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలు తప్పు చెయ్యడం డైవర్షన్ పాలిటిక్స్తో దానిని కప్పిపుచ్చడం చేసారు. ఇప్పుడు ప్రజలు 11 సీట్లకు పరిమితమైన అదే ధోరణితో రాజకీయాలు చేయడం సిగ్గు చేటని, సాధారణంగా నూతన ప్రభుత్వం ఏర్పడితే నైతికంగా 3 నుండి 6 నెలల కాలం వారికి ఇచ్చి తరువాత తప్పు ఒప్పుల మీద ప్రతిపక్షాలు కానీ ప్రజా సంఘాలు కానీ ప్రశ్నిస్తాయి. కానీ నైతిక విలువల అర్థం కూడా తెలియని జగన్ రెడ్డి, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి 50 రోజులు కూడా కాకా ముందే నీచాతినీచంగా వ్యవహరిస్తున్నారన్నారు. జగన్ రెడ్డి గత 5 ఏళ్ళు చేసిన పాపాలు కూడా ఎన్ని కుట్రలతో కప్పి పుచ్చిన 1కి 10గా వెన్నక్కి వచ్చి జగన్ రెడ్డి పాపాల పెద్ది రెడ్డి పాపం పండే రోజు త్వరలోనే ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని తన ఐదు ఏళ్ల దుర్మార్గమైన పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థను పరిహాస్యం చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి ఈ రోజు అసెంబ్లీ బయట ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పడం హాస్యాస్పదం అని సాబీర్ ఖాన్ తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మతంగి కృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్, 36వ డివిజన్ ఇంచార్జి ఎంఎ రసూల్, టీడీపీ సెల్ పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ షరీఫ్, టీడీపీ సెల్ రూరల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దేవరకొండ ప్రసాద్, వాణిజ్య విభాగం కార్యదర్శి ఎంసి సుబ్రమణ్యం, మొగల్ అస్లాం, షేక్ ముజీబ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యాన్ని నివారించవచ్చు



**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త – వైద్యం :** కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చుని జిల్లా లెప్రసీ అధికారి షేక్ ఖాజావలి తెలిపారు. మంగళవారం నగరంలోని పలు ఆరోగ్య కేంద్రంలో ఆయన పర్యటించారు. ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందికి కుష్టు వ్యాధి నియంత్రణకు పలు సూచనలు సలహాలను అందజేశారు. ఇంటింటా నిర్వహిస్తున్న కుష్టు వ్యాధి సర్వే సర్టిఫికెట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సునీల్ బాబు, ఎస్వి సుబ్బయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవన్‌లో క్యాన్సర్ పై అవగాహన



**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త – వైద్యం :** నగరంలోని విద్యుత్ భవన్‌లో మహిళ అధికారులు, మహిళా ఉద్యోగులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ విజయన్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేసినందుకు రెడ్ క్రాస్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. క్రమం తప్పకుండా వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం చేయాలని తెలిపారు. ఒత్తిడిని నియంత్రించేందుకు యోగా, ధ్యానం వంటి విధానాలను అనుసరించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. లక్ష్మీ మాట్లాడుతూ క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుందని కానీ చాలా మంది చివరి దశలో గుర్తించి తమ జీవితాన్ని కోల్పోతున్నారని తెలిపారు. శరీరంలో ఏ భాగంలోనైనా క్యాన్సర్ రావచ్చు. శరీరంలోని కణాలు అదుపులేకుండా పెరిగినప్పుడు క్యాన్సర్ వస్తుంది. మహిళలు బ్రెస్ట్ కోలోరెక్టల్, ఊపిరితిత్తులు, గర్భాశయ, థైరాయిడ్, క్యాన్సర్లు ఎక్కువగా వస్తుంటాయి. క్యాన్సర్ తొలిదశలో విపరీతమైన అలసట, ఆకలి తగ్గడం, మూత్ర విసర్జన సమయంలో నొప్పి, మూత్రంలో రక్తం, రొమ్ము లేదా శరీరంలోని ఇతర భాగంలో గట్టిపడడం, చర్మం పసుపు రంగులోకి మారడం చర్మం పై మార్పులు, దగ్గు, బొంగురు పోవడం వంటి సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. వీటిని గమనించి పరీక్షలు చేయించుకుంటే మంచిదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి, డాక్టర్ కన్యాకుమారి, సిస్టర్ పద్మజ, విద్యుత్ శాఖలోని మహిళ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో పేదలకు పెద్దపీట : బీజేపి ప్రవీణ్



**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త – వైద్యం ;** ఈ ఏడాది ప్రారంభంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో చెప్పినట్లుగానే పేదలు, మహిళలు, యువత, రైతుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం రామ్మూర్తి నగర్‌లో ఉన్న బిజేపి జిల్లా కేంద్ర విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యంతర బడ్జెట్‌లో చెప్పినట్లుగా ఇప్పటికే రైతల కోసం అన్ని ప్రధాన పంటలకు అధిక కనీస మద్దతు ధరలు ప్రకటించినట్లు ఆయన చెప్పారు. 80 కోట్ల మందికి లబ్ధి కలిగేలా ప్రధాన మంత్రి గరీబ్ కల్యాన్ యోజనను ఐదేళ్ల పొడిగిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక 4.1 కోట్ల యువతకు అయిదేళ్ల కాలంలో 2 లక్షల కోట్ల రూపాయిలతో అయిదు పథకాలు రైతుల కోసం వచ్చే రెండేళ్లలో అధిక దిగుబడులిచ్చే, వాతావరణ పరిస్థితులను తట్టుకునే 109 కొత్త వంగడాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు అన్నారు. 32 రకాల వ్యవసాయ, ఉద్యాన పంటల్లో ఈ కొత్త వంగడాలను తీసుకొస్తామన్నారు. మహిళ పేరిట ఆస్తులు రిజిస్టర్ చేసినప్పుడు స్టాంప్ డ్యూటీలో తగ్గింపు ఇవ్వడం నిజంగా మహిళలకు ఒక వరంలాంటి బడ్జెట్ అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని ఆయన అన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ



**మర్రిపాడు, జులై23, ప్రభాతవార్త :** మండలంలోని చుంచులూరు ఉన్నతపాఠశాలలో గతసంవత్సరం జరిగిన 10వ తరగతి పరిక్షల్లో మొదటి నాలుగు స్థానాలు సాధించిన కలిశెట్టి జ్ఞాపిక, ఇందూరు లక్ష్మీప్రసన్న, పవన్‌కళ్యాణ్, వనం విజితలకు చింతంరెడ్డి సిద్దారెడ్డి-జయమ్మల కుమారుడు , పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రవాస భారతీయుడైన సుదర్శన్‌రెడ్డిలు 12వేల రూపాయల నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడి అభ్యర్థన మేరకు 22వేల రూపాయలు విలువచేసే ప్రింటర్‌ను పాఠశాలకు బహూకరించారు. ఈసందర్భంగా జరిగిన క్యాక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి పాఠశాల అభివృద్ధికి సహకరించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దాతలసహకారాన్ని అందిపుచ్చుకొని ఉన్నతస్థాయికిఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రమణయ్య, తంగేడుపల్లి సుబ్బయ్య, మల్లేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన పెరగాలి



**వేగూరు( కోవూరు,) జూలై 23 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు గానూ ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంపై అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈవోపీఆర్డీ నాగూర్‌వలి అన్నారు కోవూరు మండలం వేగూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకంపై పంచాయతీలు దృష్టి పెట్టడం మంచి కార్యక్రమం అన్నారు. మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా చేపట్టాలని సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను నిశితంగా పరిశీలించి ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని పంచాయతీ పాలకవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి అశోక్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు , శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ సుధాకర్, తదితరులు ఉన్నారు.

## కండలేరు డ్యామ్ గేట్ల మరమ్మత్తుల పనులు ప్రారంభించాలి




**నెల్లూరు అర్బన్, జులై 23, ప్రభాతవార్త :** కండలేరు డ్యామ్ గేట్ల మరమ్మత్తుల కోసం ప్రాజెక్టు అధికారులు నామినేషన్ ప్రక్రియలో పనులు ప్రారంభించాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలుగు గంగ ఎస్సి ఎన్వీ రమణ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కండలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఒక గేటు పూర్తిగా మొరాయించి పనిచేయడం మానేసిందని రమేష్ పేర్కొన్నారు. కండలేరు జలాశయానికి మీరు వచ్చే సమయం ఆసన్నమైనందున నాలుగు పర్యాయాలు టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. గేట్ల మరమ్మత్తుల కోసం అత్యవసర పనుల కింద నామినేషన్ ప్రక్రియలోనైనా ప్రాజెక్ట్ అధకారులు గేట్లు మరమ్మతులు పూర్తి చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**అనంతసాగరం, జులై23, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల, పడమటికంభంపాడు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ తాజ్‌మస్రూర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, కొళాయి అందంచడమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఎక్కడా నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమల వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. దాంతో అనారోగ్యాలను తగ్గించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయోగించుకోవాలని బయట ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. మంచినీటి వృథాను అరికట్టాలని, మరుగుదొడ్లు వాడకంచేపట్టాలన్నారు. మరుగుదొడ్లు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం హిల్ కాలనీ వాసులు సంవత్సరం నుండి నీరు రావడం లేదని, నీరు అందించాలని వినతిపత్రం అందజేశారు. అలాగే సోమశిల స్టేట్‌బ్యాంక్‌ను అనంతసాగరంలో పెట్టేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని అలాకాకుండా ఇక్కడే ఉండేందుకు సహకరించాలని ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్.కె.మహబూబ్‌బాషా, మాజీ సర్పంచ్ ఉప్పల విజయకుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సుదర్శన్‌బాబు, స్వచ్ఛభారత్ ఎంఆర్‌జి శివరామిరెడ్డి , పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దెలమడుగులో విలువైన ప్రభుత్వ భూములను కాపాడండి



**రాపూరు, జూలై23ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలో వున్న మద్దెలమడుగు సెంటర్‌లో ఎంతో విలువైన ప్రభుత్వభూములను కాపాడాలని ఎం.ఎస్.పి ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల ఇన్‌చార్జ్ చింతగుంట అంకయ్య తహశిల్దార్‌వెంకటస్వామిని మంగళవారం కోరారు. మద్దెలమడుగు సెంటర్‌లో వున్న కోట్లాది రూపాయిల విలువైన ప్రభుత్వభూములు, వాగు పోరంబోకు భూములను కోంత మంది రియల్ ఏస్టేట్ వ్యాపారులు దౌర్యన్యంగా ఆక్రమించివాటిలో ఆక్రమ లేఔట్‌లు ఏర్పాటు చేసి సోమ్ము చేసుకుంటున్నారని వెంటనే ఈ భూములను కాపడి ఇళ్లు లేనినిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. లేని పక్షంలో యంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ఆధ్యక్షుడుమందకృష్ణ మాదిగ దృష్టికి సమస్యను తీసుకువెల్లి ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈయన వెంట రాపూరు యంఆర్‌పిఎస్ కమిటీ సభ్యులు తదితరులున్నారు

## పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి



**లేగుంటపాడు(కోవూరు,) జూలై 23 ప్రభాతవార్త :** గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో ఓడీఎఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చకేసిన చెతనత కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా కోవూరు మండలంలోనే లేగుంటపాడు పంచాయతీ జలజీవన్ మిషన్ పనులు నూరుశాతం పూర్తిచేసి ఆదర్శంగా ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరికైనా ఇంకా వ్యక్తిగత మరుగుదొడ్లు లేకపోతే అటువంటి వారు దరఖాస్తు చేసుకుని ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను, కుళాయి పన్ను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చిన్న, సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూలై 23 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కోవూరు క్లస్టర్ పరిధిలోని ఐదు మండలాల్లో పండ్ల తోటలు , ఇతర మొక్కల పథకాన్ని సన్న, చిన్నకారు రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డ్వామా ఏపీడీ మృదుల అన్నారు. కోవూరులోని డ్వామా కార్యాలయంలో మంగళవారం ఆమె పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సన్న చిన్నకారు రైతులు తమ పొలాల్లో మామిడి, నిమ్మ, సపోట, జీడిమామిడి, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్, జామ, వంటి పంట్ల మొక్కల పెంపకంపై దృష్టి పెడితే మొక్కల సరఫరా నుంచి మొక్కలు గుంటలు తీసి నాటి వాటికి అవసరమైన ఎరువులను మూడు సంవత్సరాల వరకు అందించేలా ఈ పథకం కింద సహకారం ఉంటుందన్నారు. అదేవిధంగా ఎర్రచందనం మొక్కల పెంపకంపై రైతులు దృష్టి పెడితే వీటిని మాత్రం ఒక్కొక్క మొక్క రూ.5 వంతుల రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించి మిగతా రవాణా ఖర్చులు రెండు సంవత్సరాల వరకు ఈ పథకం కింద అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ పొలాలతో పాటు పొలాల గట్లు చుట్టూ కూడా ఇటువంటి మొక్కల పెంకం కూడా చేపడితే వారికి ఎంతో ఉంటుందన్నారు. పథకాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి




**కోవూరు, జూలై 23 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను, కుళాయి పన్నులు సకాలంలో ప్రజలు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో శ్రీరామాంజనేయులు తెలిపారు. కోవూరు గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం ఓడీఎఫ్‌పై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా కోవూరు గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేకంగా చొరవ తీసుకుని పారిశుధ్య కార్మికుల చేత ప్రతి రోజూ రెండు పూటలా పారిశుధ్య పనులు చేయించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈవోపీఆర్డీ నాగూర్‌వలి మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సిన బకాయిలు కూడా సకాలంలో చెల్లించేలా గ్రామస్తులు తోడ్పడాలన్నా రు. ఇంకా జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పంచాయతీ ఉపసర్పంచ్ మైనుద్దీన్, కోఆప్షన్ సభ్యులు జుబేర్‌బాషాలు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను నిశితంగా పరిశీలించి ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని పంచాయతీ పాలకవర్గానికి సూచించారు.

## యాప్‌తో చెల్లింపులపై అవగాహన



**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త – వైద్యం :** నగరంలోని టౌన్ డివిజన్ పరిధిల్లో విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలలో వినియోగదారులకు విద్యుత్ బిల్లులను యాప్స్ ద్వారా ఎలా చెల్లించాలో వినియోగదారులకు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ వి. విజయన్ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని, వినియోగదారులకు ఏ సందేహం ఉన్న రెవెన్యూ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్క్‌లను సంప్రదించవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లు చెల్లించడం చాలా సులభతరమని ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా విద్యుత్ బిల్లులను ఇంటి దగ్గర నఉండే మనం చెల్లించవచ్చని క్యూలో నిలబడి బిల్లులు కట్టే అవసరం ఉండదని తెలిపారు. యూపీఐ యాప్స్ ద్వారా విద్యుత్ బిల్లును చెల్లించవచ్చని తెలిపారు. విద్యుత్ శాఖ వెబ్‌సైట్‌లో గూగుల్ క్రోమ్‌లోకి వెళ్లి ఏపీఎస్పీడీసీఎల్ బిల్ పేమెంట్ అని టైప్ చేయగా బిల్ డెస్క్ ఆప్షన్ వస్తుంది. బిల్ డెస్క్ పై మనం క్లిక్ చేసి 13 అంకెల సర్వీసు నెంబరును ఎంటర్ చేసి దాని కింద భాగాన క్యాప్చర్ ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి వెంటనే మన సర్వీస్ నెంబర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు డిస్ప్లేలో కనిపించును. మనం ఒకసారి వివరాలు చూసుకొని సబ్మిట్ చేయగా వెంటనే మనం ఎంత బిల్ కట్టాలో తెలుస్తుంది. ఆ అమౌంట్‌ను మనం క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ద వాలెట్, గూగుల్ పే, ఫోన్ పే, రూపే కార్డ్స్ ద్వారా మనం చాలా సులభంగా చెల్లించవచ్చని తెలిపారు. ప్లే స్టోర్‌లో ఏపీ ఎస్పీడీసిఎల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని తర్వాత 13 అంకెల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకోవడం ద్వారా మొబైల్ యాప్స్ ద్వారా వివిధ రకాల సేవలకు పొందవచ్చును. దీనిలో బిల్ పే ఆప్షన్ ద్వారా విద్యుత్ బిల్లులకు ఎలాంటి అదనపు రుసుము లేకుండా సులభంగా కొట్టవచ్చన్నారు. వినియోగదారులు సర్వీస్‌కు సంబంధించిన విద్యుత్ వినియోగం బిల్లు వివరములు, బిల్లు చెల్లింపు, విద్యుత్ సరఫరా పరిస్థితి వివరములు తెలుసుకొనేలా సరికొత్త సేవలు ఈ యాప్ ద్వారా దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ యాప్‌లో పేమెంట్ హిస్టరీలో ప్రతినేలా చెల్లించిన బిల్లులు వివరములు కూడా మనం చూసుకోవచ్చును. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఏ. సోమశేఖర్ రెడ్డి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి. మురళి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూధన్ రెడ్డి, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ నాగమణి, శ్రీలత జూనియర్, అకౌంట్స్ ఆఫీసర్స్ శ్రీధర్ రాజు, సుబ్బయ్య, గోపాలకృష్ణ, మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ పనులకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, జూలై 23 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని వేగూరు ఫీడర్‌కు సంబంధించి ఇనమడుగు సెక్షన్ ప్రాంతంలో ఆర్‌డీఎస్ఎస్ హెచ్‌టీ 11కేవీ నూతన పనులను చేపడుతున్న దృష్ట్యా ఈ సెక్షన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం వరకు ఉదయం 3 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే రైతులకు విద్యుత్ సరఫరా ఉంటుందని, ఆయా వేళల్లో మాత్రమే రైతులు విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబు తెలిపారు. కోవూరులోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇనమడుగు సెక్షన్ పరిధిలోని ఇనమడుగు, వేగూరు, లేగుంటపాడు, సీతారామపురం, జమ్మిపాలెం గ్రామాల్లో బుధవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న నూతన విద్యుత్ లైన్ల పునరుద్ధరణ దృష్ట్యా వినియోగదారులు ట్రాన్స్‌కోకు సహకరించాలన్నారు. నూతన,పనులను చేస్తున్న దృష్ట్యా పై సమయాల్లో విద్యుత్ సంఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు అవగాహన చేసుకుని సహకరించాలన్నారు.

## అసైన్డ్ భూములలో లే అవుట్‌లు వేస్తే చర్యలు

**రాపూరు, జూలై23ప్రభాతవార్త :** పేదలకు వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములలో లే అవుట్‌లు వేస్తేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని ఆ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని నెల్లూరుఆర్డీఓ మలోలా తెలిపారు. మంగళవారం ఆయన రాపూరులో వివిదంలో వున సర్వే నెంబరు 1056లోని ప్రభుత్వభూములను పరిశీలించారు. ఈ భూములలో ఫ్లాట్లుగా చేసి హద్దు రాళ్లు నాటివుండటం గమనించిన ఆయన ఈ భూములను ఎవరికి పంపిణీ చేసారో వారికి నోటిసులు ఇవ్వాలని తహశిల్దార్ వెంకటస్వామిని ఆదేశించారు. గతంలోఈ భూములు వ్యవసాయం కోసం పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే ఈ భూములలో లే అవుట్‌లు వేసి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారన్న ఆరోపణలతో భూములు ఆర్డీఓ పరిశీలించినట్లు ఆధికారులుతెలిపారు. ఆర్డీఓ వివాదాస్పద భూములను పరిశీలిస్తున్నప్పటికి స్థానిక మీడియా ప్రతినిధులకు రెవెన్యూ అధికారులు సమాచారం ఇవ్వక పోవడం విశేషం.

## విలువలు తెలియని జగన్



**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త – వైద్యం** నైతిక విలువలేని జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి విమర్శించారు. మంగళవారం నగరంలోని టిడిపి జిల్లా కేంద్రంలో శ్రీనివాసులు రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న అసెంబ్లీ గేట్ వద్ద జరిగిన సంఘటన చూస్తే జగన్మోహన్ రెడ్డి శాడిస్ట్‌తో పాటు తెలివితక్కువ దద్దమ్మ అని అందరికీ అర్థమైందన్నారు. వైసిపికి చెందిన ఇద్దరు కార్యకర్తలు చంపుకుంటే రాష్ట్రపతి పాలన పెడతారా అంటూ ఆయన ప్రశ్నించారు. ఇంకా జగన్‌కి పదవి మీద వ్యామోహం పోలేదని ఆయన వైఖరి నచ్చక ఆరుగురు ఎమ్మెల్యేలు గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారంటూ ఆయన బాంబ్ పేల్చారు. పోలీసులను అడ్డం పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి ఎన్నో అక్రమాలు చేశారని తమ కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెట్టారని ఆయన గుర్తు చేశారు. సిటీ నియోజకవర్గంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. కార్యకర్తలను కాపాడుకున్నానని చంద్రబాబు, బాలయ్యబాబు ఆశీస్సులతో పోరాటాలు చేశానని కోటంరెడ్డి వెల్లడించారు. 64 అక్రమ కేసులు పెట్టినా ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. అసెంబ్లీలో భువనేశ్వరమ్మను తిట్టిన యదవలు, శాసన మండలిలో జిప్ విప్పిన సైకోలు అడ్రస్ లేకుండా పోయారంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు తలచుకుంటే ఒక్క వైసిపి కార్యకర్త కూడా మిగలరని వ్యాఖ్యానించినా ఆయన తాము వైసిపి లాగా కక్ష సాధింపు చర్యలకు దిగబోమని స్పష్టం చేశారు. ఆరు నెలలు కూడా పోరాటాలు చెయ్యలేక వైసిపికి చెందిన పలువురు నేతలు తమ ఇళ్ల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఏపీ రాజకీయాల్లో జగన్ త్వరలో కనుమరుగు అవ్వడం ఖాయమని కోటంరెడ్డి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడల మధు, కపిర్ శ్రీనివాసులు, కువ్వరపు బాలాజీ, జహీర్, అంచూరి శ్రీనివాసులు నాయుడు, కొకు మహేంద్ర రెడ్డి, పుట్టా అజయ్ రెడ్డి, మోయుధిన్, నాగేంద్ర, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం



**నెల్లూరు అర్బన్, జులై 23, ప్రభాతవార్త** సముద్ర తీరప్రాంత మత్స్యకారుల సాంప్రదాయ జీవన విధానానికి ఇబ్బందులు లేకుండా కోస్టల్‌జోన్ మేనేజ్మెంట్ ప్లాన్‌ను అమలు చేయాలని మత్స్యకారులు అధికారులను కోరారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కోస్టల్ జోన్ మేనేజ్మెంటు ప్లాన్ ఖరారు పై జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈప్రజాభిప్రాయ సేకరణకు బోగోలు, విడవలూరు, మైపాడు, ఇందుకూరుపేట, ముత్తుకూరు తదితర మండలాల తీరప్రాంత గ్రామాల నుంచి పలువురు మత్స్యకారులు, పలు సంఘాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ దశాబ్ధాలుగా సముద్ర తీర ప్రాంతాల్లో చేపలవేటపై ఆధారపడి జీవిస్తున్న తమ హక్కులకు భంగం కల్గించకుండా ఈ ప్లాన్‌ను అమలు చేయాలని కోరారు. సిఆర్‌జెడ్ ఖరారులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రజాభిప్రాయ సదస్సులను తీర ప్రాంత గ్రామాల్లో నిర్వహిస్తే ఎక్కువ మంది మత్స్యకారులు హాజరయ్యే అవకాశం ఉందని సూచించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను మత్స్యకారులు అధికారులకు వివరించారు. కడలూరుకు చెందిన తమిళ జాలర్ల వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని, తమ మత్స్య సంపదను వారు దోచుకెళ్తూ తమ పై దాడులు చేస్తున్నారని, తమకు రక్షణ కల్పించాలని కోరారు. బకింగ్ హామ్ కెనాల్ పూడికతీత పనులు చేపట్టాలన్నారు. ఎస్‌టిలకు గుర్తింపు కార్డులు అందజేసి మత్స్యశాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. సముద్రతీరంలో వున్న మడ అడవులను కాపాడాలని, ఎటువంటి హాని కల్గించకుండా చూడాలన్నారు. మైపాడు బీచ్‌ని అభివృద్ధి చేయాలని, అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మత్స్యకారుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నామని, బోట్లను ఎస్సీ ఎస్టీలకు 60 శాతం, ఇతరులకు 40 శాతం రాయితీతో ఖరీదైన బోట్లను చేపల వేట కోసం అందజేస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు జాలర్ల అక్రమ ప్రవేశాలపై జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ ఖరారులో మత్స్యకారులు తెలిపిన అన్ని అభిప్రాయాలను వీడియో రికార్డు చేసి కేంద్ర పర్యావరణ శాఖకు నివేదిస్తామని ఈఈ రాజశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్విరాన్‌మెంట్ సీనియర్ ఇంజనీరు శాస్త్రి, పొల్యూషన్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల చొరవ స్ఫూర్తిదాయకం



కోవూరు, జూలై 23 ప్రభాతవార్త : ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అధ్యాపకులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఒక్కొక్క విద్యార్థికి 12 నోటు పుస్తకాలు ఉచితంగా అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ సికిందర్ తెలిపారు. కోవూరులోని టీఎన్‌సీ కళాశాలలో మంగళవారం కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఇచ్చిన సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

## కేంద్ర సహాయమంత్రి పెమ్మసానితో ఎంపీ వేమిరెడ్డి భేటీ



**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త – వైద్యం** నెలూ ్లరు జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని చా లా రోడ్లు గత ఐదేళ్లుగా ఎలాంటి నిర్వహణ లేక తీవ్రంగా దెబ్బతిన్నాయని నెల్లూరు పార్లమెంటు స భ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ వేమి రెడ్డి. ఈ సందర్భంగా ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. రహదారుల నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో రోడ్లు దెబ్బతిన్నాయని, దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ, మండల స్థాయి, జిల్లా స్థాయిలో వైద్యం, విద్య, ఇతర అవసరాలు, రవాణాకు సంబంధించి గ్రామీణ ప్రజలకు ఈ రహదారులు ఎంతో ఉపయుక్తమన్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులైన వరి, మొక్కజొన్న, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, సముద్ర ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడానికి గ్రామీణ రహదారులు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి రహదారులను బాగు చేసి జిల్లా ప్రజల అవస్థలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా కోవూరు నియోజకవర్గంలో ఉన్న గ్రామీణ రహదారులు తీర ప్రాంత గ్రామాలకు రవాణా సదుపాయాన్ని అందిస్తాయని, అనేక గ్రామాలు బంగాళ ఖాతం సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్నందున తుఫానుల సమయంలో ఈ రహదారులు చాలా ఉపయోగపతాయని తెలియజేశారు. కాబట్టి గ్రామీణ ప్రాంత రహదారులను బాగు చేసి జిల్లా, కోవూరు ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి రహదారుల బాగుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డిగ్రీ ఫలితాలలో శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**కావలి రూరల్, జులై 23 ప్రభాతవార్త** విక్రమ సింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాలలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి పట్టణ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి టాపర్స్‌గా నిలిచారు. బిఎస్సీ(యంఎస్‌సిఎస్)లో ఎస్.డి.ఆయేష 9.73, ఎన్.మీనంజలి 9.52, జె.దీపక్ 9.23 పాయింట్లు సాధించి పట్టణ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించు కున్నారు. బిఎస్సీ(యంపిసిఎస్)లో షేక్ షాలిమ 9.13, జి.ప్రవీణ 9.11, బిఎస్సీ(బిసిసిఎ) విభాగంలో ఎ.నాగలక్ష్మి, జ్యోతిక 9.38, యం.వీణవని 9.35, బిసిఎ విభాగంలో బి.తేజస్వని 9.08, బికాంలో యం.కృష్ణవంశీ 9.22, యు.కవిత 9.06, బిఎ ఎకనామిక్స్ విభాగంలో యం.శోభారాణి 8.95, వై.బ్లెస్సీబ్యూలాష్ 8.95 అత్యున్నత పాయింట్లు సాధించారు.ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ మా కళాశాలలో ఎప్పటికప్పుడు సాంకేతిక పరమైన అంశాలను విశదీకరిస్తూ నిరంతరం వాటిని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే ఉత్తమ బోధన చేయడం వల్ల ఇంతటి ఘన విజయాలు సాధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం క్యాంపస్ ప్లేస్‌మెంట్ నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరాం, అకడమిక్ ప్రిన్సిపాల్ పి.వి.రావు,నాక్ ప్రిన్సిపాల్ రవికాంత్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తహశిల్దార్ కార్యలయం ప్రాంగణంలో బియ్యం ఆటోల బ్యాటరీలు మాయం

**రాపూరు, జూలై23ప్రభాతవార్త** రాపూరులోని రెవెన్యూ కార్యలయం ప్రాంగణంలో నిలిపి వున్న ఇంటి వద్దకే నిత్యవసర సరకుల రవాణాఆటోలకు సంబందించిన వాహనాల బ్యాటరీలు మాయం అయ్యాయి. గత ప్రభుత్వంలో నిత్యవసర సరకులు ఇంటి వద్దనేఅందించేందుకు మండలానికి 8 ఆటోలు ఇవ్వడం జరిగింది. అయితే ఇందులో రెండు ఆటోలకు సంబందించినడ్రైవర్‌లు తమకు గిట్టుబాటు కావడం లేదని గత సంవత్సరం రోజులుగా రెండు ఆటోలను యంపీడీఓ,యంఆర్‌ఓకార్యలయం వద్ద వుంచారు. అయితే ఈ వాహనాలలో వున్న బ్యాటరీలు చోరికి గురైనాయి. ఈ రెండు కార్యాలయాలకుఎదురుగానే పోలీస్ స్టేషన్, ముందు వైపు పోలీస్ సర్కిల్ కార్యలయం వుండటం విశేషం.దీంతో పోలీస్ స్టేషన్‌కుఎదురుగా వున్న కార్యలయంలోనే నిలిపి వున్న ఆటోలలో బ్యాటరీలు గల్లంతైనా,రెవెన్యూ శాఖాధికారులు ఇప్పటి వరకు స్పందించలేదని స్ధానికులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యలయాల వద్ద వున్న ఆటోలకు భద్రత కల్పించాలని స్ధానికులు కోరుతున్నారు.



## సిహెచ్‌సి వైద్యశాల తనిఖీ చేసిన జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త



**రాపూరు, జూలై23ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా ప్రభుత్వఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ రమేష్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిపై భాగాన జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను రోగులనుఅడిగి తెలుసుకున్నారు. డిసిహెచ్‌ఎస్ వెంట వచ్చిన ఫార్మసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆసుపత్రిలోని ఫార్మసీని తనిఖీచేసి మందుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికివచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదపూర్వకంగాప్రవర్తించాలని కోరారు. ఈయన వెంట ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ సరస్వతి,వైద్యులు డాక్టర్ నర్మదా,డాక్టర్ రేష్మా, పలువురు సిబ్బంది వున్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలి



**కావలి, జులై 23 ప్రభాతవార్త** సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకుని వ్యాధులు సోకగానే వైద్యుల్ని సంప్రదించి వైద్యం అందుకోవాలని కావలి ఐయంఎ బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీరాంమనోహర్‌బాబు, మేఘన స్టార్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విజయభాస్కర్‌లు తెలిపారు. కావలి పట్టణ నలంద టాలెంట్ స్కూలు ఆవరణలో మంగళవారం సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇఎన్‌టి వైద్యులు డాక్టర్ పి.విజయభాస్కర్‌రావు విద్యార్థులను పరీక్షించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ డాక్టర్లు మాట్లాడారు. వాతావరణ మార్పుల వల్ల వచ్చే వివిధ రకాల వైరల్ జబ్బులను సీజనల్ వ్యాధులని తెలిపారు. వాటిలో ముఖ్యంగా జలుబు, దగ్గు,ఫ్లూజ్వరం, టైఫాయిడ్ వ్యాధులను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇలాంటి వ్యాధులను తొలి దశలోనే గుర్తించి వాటికి తగిన విధంగా వైద్యం అందుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు కాచి చల్లార్చిన నీరు తాగాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చిన్న పిల్లలుగా వున్నప్పుడే వయసుకు తగ్గట్టు వ్యాక్సిన్లు, టీకా వేయించుకుంటే పెద్ద అయిన తర్వాత సీజనల్ వ్యాధుల పట్ల ఇబ్బంది వుండదన్నారు. జనవిజ్ఞాన వేదిక మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పదంతో సత్యాన్వేషణ కోసం సైన్స్ విజయాలను ప్రజలకు తెలియజేస్తుందని జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ ఉపాధ్యక్షుడు కందికట్టు నారాయణ, పాఠశాల డైరెక్టర్ యం.డి.వసీమ్, ప్రిన్సిపాల్ మెహతాజ్, వైస్ ప్రిన్సిపాల్ ఇఫ్రాన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. జెవివి కోశాధికారి టి.సుబ్బరామశర్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ది టీడీపీతోనే సాధ్యం



**సైదాపురం, జులై 23, ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని చాగణం గ్రామ టీడీపీ నాయకులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చాగణం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పిలుపు మేరకు గ్రామ సీనియర్ నాయకులు జైరాఘవరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చిత్రపటాలను సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కే.రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సిద్దయ్య, వెంకటరమణయ్య, టీడీపీ నాయకులు అందాటి దయాకర్‌రెడ్డి, సుబ్బరామయ్య, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.







## రేబాల కాలువపై మ్యాన్‌హోల్స్‌కి బండలు ఏర్పాటు



**బుచ్చి జులై 23 ప్రభాతవార్త** రేబాల కాలువపై న్యూడా నిధులతో నిర్మించిన స్లాబ్‌ను చెన్నూరురోడ్డుకి కలువుతు రాంప్ నేర్మించాలని, మ్యాన్‌హోల్స్ పై బండ పెట్టాలని సిపిఎం నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానీభాషా, పడవల సుబ్రమణ్యం, యువజనసంఘం నాయకులు కొమ్మి శ్రీనివాసులు ,సిఐటియు నాయకులు మాల్యాద్రి ,కామయ్య, సునీల్‌లు కమీషనర్ రమణబాబుకు మంగళవారం ఉదయం వినతి పత్రం అందచేశారు.వెంటనే స్పందించిన కమీషనర్ రమణబాబు సుమార్ 18 మ్యాన్‌హోల్స్‌కి బండలు ఏర్పాటు చేశారు. కమీషనర్ రమణబాబు ,టిడిపినాయకులు తాళ్ళనరసింహస్వామి, సిపిఎం నాయకులతో కలిసి మ్యాన్‌హోల్స్‌ని పరిశీలించారు .అలాగే కాలువపక్కన గ్రావిల్ కూడా తోలిస్తామని హామి ఇవ్వగా సిపిఎంనాయకులు ప్రత్యేకంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ సుధీర్, మున్సిపల్ సిబ్బంది అనీల్,ప్రసాద్ తదితరులున్నారు.

## శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు



**కోవూరు, జూలై 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ పరిధిలో 1.20 కోట్ల వ్యయంతో శివాలయం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2024 సంవత్సరం ఆఖరులోగా ఈ నిర్మాణ పనులు పూర్తిచేసేలా ఈ పనులు పొందిన కాంట్రాక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఆళ్లగడ్డ, చెన్నై ప్రాంతాల నుంచి శిల్పులను తీసుకువచ్చి గ్రానైట్ రాళ్లపై చూడముచ్చటగా బొమ్మలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఆలయ నిర్మాణ పనులు సగభాగం పూర్తయ్యాయి. మిగిలిన పనులు కూడా శరవేగంగా పూర్తి చేసి సకాలంలో అందించేలా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కూడా ప్రత్యేక దృష్టి సారించారు.

## అధికారుల అత్యుత్సాహం - భక్తులకు శాపం



**వింజమూరు, జులై23, ప్రభాతవార్త :** ప్రముఖ ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీగుహమల్లీశ్వర లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ అధికారి అత్యుత్సాహం భక్తులకు శాపంగా మారింది. వింజమూరు మండలం నల్ల గొండ్ల గ్రామంలో స్వంభూగా వెలసియున్న శ్రీగృ హమల్లీశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ గర్భగుడి మరమ్మత్తులకు గురైన నేపథ్యంలోఆలయ ధర్మకర్త దృష్టికి తీసుకురావడంతో ఆలయధర్మకర్త పెద్ద మనసుతో నిర్మాణ పనులు చేసేందుకు ఆమోదం తెలపడంతో ఆలయ అధికారి నిబంధనలకు విరుద్ధంగా భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా దేవాదాయశాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండానే ఆలయ గర్భగుడిలోని శ్రీసంతాన వేణుగోపాల స్వామి, రంగనాయకుల స్వామి రాతి విగ్రహాలను తొలగించి ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించారని భక్తులు వాపోతున్నారు. ఈసంఘటనపై ఎండోమెంట్ అధికారులు ఆలయానికి వచ్చి ఎండోమెంట్ డిఇఒ ఇటీవల వచ్చి ఆలయంలో జరిగిన సంఘటనలపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు తెలపడంతో మంగళవారం దేవాదాయ, జ్యూయలరీ వెరిఫికేషన్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రమౌళి పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు పరంకుశం సత్యనారాయణాచార్యులు , తాజా, మాజీ కమిటీ సభ్యులను విచారించారు. ఆ సమయంలో తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇఒ విచారణ అధికారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని సభ్యులు వాపోయారు. విచారణ అనంతరం అసిస్టెంట్ కమీషనర్ కమిటీ సభ్యులచే తెల్లకాగితాలపై సంతకాలు చేయించుకొని వెళ్ళినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి చైర్మెన్లుగా పని చేసిన వారు కోట్లాదిరూపాయలు సొంతనిధులను వెచ్చించి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రతినిత్యం తపిస్తుంటే అధికారి మాత్రం ఆలయకమిటీ సభ్యులను కూడా తప్పుదోవ పట్టించి ఆలయ పనులు నిబంధనలకు విరుద్ధం చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

## నాగబాబును సత్కరించిన జనసేన కోర్ కమిటి సభ్యులు నూనె

**నెల్లూరు, జులై23 ప్రభాతవార్త–విద్య** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శిని ఆ పార్టీ జిల్లా కోర్ కమి టి సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్ మంగళగి రిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూనె నాగ బాబును పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగబా బు మాట్లాడుతు జిల్లాలో పార్టీ బలోపేతానికి అంద రూ కలిసి కృషి చేయ్యాలన్నారు. ఇతర రాజకీయ పార్టీలకు సాద్యంకాని విధంగా జనసేన పార్టీ వారి కార్యకర్తలకు బరోసా కల్పించేందుకు ముందడుగు వేసిందన్నారు. ఇందులో భాగంగా క్రీయాశీలక సభ్యత్వం పేరుతో ప్రతి కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద భీమా కల్పించే కార్యక్రమం చేపటడటం జరిగిందన్నారు. అందరూ నాయకులు, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆవశ్యకతను అందరికి వివరించి సభ్యత్వాలను చేపించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అందరికి కలుపుకుని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్, జిల్లా కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్,ఏటూరి రవికుమార్, గు ర్రం కిషోర్‌బాబు, ప్రసాద్,హరిరెడ్డి రిషి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి పెద్దపీట



**సంగం జులై 23 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలలోనే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించడం అద్భుతమని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ గల నాయకుడు అనేందుకు ఇది నిదర్శనమని సంగం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబు ప్రశంసించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి( అమరావతి రాజదాని అభివృద్ధికి) 15 వేల కోట్లు కేటాయించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరంకి పూర్తి స్ధాయిలో నిదులు అందిస్తామని చెప్పడం అపూర్వం అని కొనియాడారు. రాయల సీమ, ప్రకాశం,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి, పారిశ్రామికా భివృద్ధికి హైదరాబాద్,బెంగుళూరు పారి శ్రామిక కారిడార్‌లోని నోడలకు ప్రత్యేక సాయం ప్రకటించడం హర్షనీయమని అన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలు అభివృద్ధి, నీరు,విద్యుత్,రైల్వే,రోడ్లు ప్రాజక్టులకు ప్రత్యే నిధులు కేటాయింపు, విభజన చట్టంలో హామిలు అమలు, పూర్వోదయ పథకం ద్వారా ఆంద్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్రాజక్టు ప్రకటించడం ఇది కూటమి విజయానికి గొప్ప బహుమతి అని అన్నారు.అలాగే దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి నాయకత్వంలో ఆత్మకూరు నియోజకర్గం కూడా అనూహ్య రీతిలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు.